వాస్తు

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

ఖమ్మం fb.com/vaartha

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

1-1-2025 బుధవారం సంపుటి: 30 సంచిక: 334 పేజీలు: 8+16 వెల: 6.50


సంక్రాంతి పండుగకు 6432 ప్రత్యేక బస్సులు 3

మహాకుంభ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి 5




కొత్త సంవత్సరం సందర్భంగా మా పాఠకులు, ప్రకటన కర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు

## శుభాకాంక్షలు

-డా॥ గిరీష్ కుమార్ సంఘీ
'వార్త' చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్





మంగళవారం న్యూజిలాండ్‌లోని అక్లాండ్‌లో న్యూ ఇయర్ వేడుకలు

## తెలుగు రాష్ట్రాల్లో అంబరాన్ని అంటిన న్యూ ఇయర్ సంబురాలు

2



# 2025లో భారత్ గ్లోబల్ లీడర్

కొత్త సంవత్సరంలో వికసిత భారత్ సాకారం

గతేడాది ఎన్ని విజయాలు సాధించినా మరింత ఉత్సాహంతో ముందుకు

అనేక రంగాల్లో భారత్ ఇప్పటికే ముందడుగు

పాలనలో పెరిగిన మహిళల భాగస్వామ్యం

**న్యూఢిల్లీ, డిసెంబరు 31:** సమిష్టిగా కృషిచేసి ఈ ఏడాదిలో అనేక విజయాలు అందుకున్నామని, 2025 లో మరింత కష్టపడి వికసిత్‌భారత్ కలలను సాకారంచేసుకుందామని ప్రధానిమోడీ పిలుపునిచ్చారు. ప్రగతి, ఐక్యత, వికసిత్ భారత్ దిశగా వేసిన అడుగులను ఈ ఏడాది గుర్తుచేస్తుందన్నారు. దేశం ఈ ఏడాదికాలంలో సాధించిన విజయాలను వివరిస్తూ ఒక విడియో షేర్‌చేసారు. దేశం అనేక రంగాల్లో పురోగతి సాధించిన సంవత్సరం 2024 అని ప్రధాని తెలిపారు. గ్రామీణ విద్యుదీకరణ ఆర్థిక >>2

'ఫార్ములా' రేస్ కేసు

# కెటిఆర్ 'క్వాష్'పై తీర్పు రిజర్వు



హైకోర్టులో ముగిసిన వాదనలు

తీర్పు వెలువడేదాకా కెటిఆర్‌ను అరెస్టు చేయొద్దని ఆదేశం

**హైదరాబాద్, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫార్ములా ఈ కార్ రేసుకు సంబంధించి ఎసిబి నమోదు చేసిన కేసును కొట్టివేయాలని కోరు తూ బిఆర్ఎస్ నాయకుడు, మాజీ మంత్రి కెటిఆర్ హైకోర్టులో దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై మంగళవారం వాదనలు ముగిశాయి. దీనిపై తీర్పును రిజర్వ్ చేసిన ధ ర్మాసనం తుది తీర్పు వెలువడే వరకు కెటిఆర్‌ను అరెస్టు చేయరాదని ఎసిబిని ఆదేశించింది. రాష్ట్రంలో రాజకీయంగా దుమారం రేపిన ఫార్ములా ఈ కార్ రేసుపై హైకోర్టులో మంగళవారం వాడివేడిగా వాదనలు కొనసాగాయి. ఈ కేసులో మొదటి నిందితు డుగా కెటిఆర్ రెండవ నిందితుడుగా సీనియర్ ఐఎఎస్ అధికారి అర్వింద్ కుమార్, మూడవ నిందితుడుగా హెచ్ఎండిఎ విశ్రాంత అధికారి బిఎల్ఎన్ రెడ్డిలు వుండడం తెలిసిందే. దీనిపై రెండు వారాల క్రితం కేసు నమోదు చేసిన ఎసిబి అంతే వేగంగా విచారణ చేబట్టి కీలక పత్రాలను జప్తు చేయడం విదితమే. కాగా తనపై ఎసిబి న మోదు చేసిన కేసును కొట్టి వేయాలని కెటిఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై ఈ నెల 20వ తేదీన హైకోర్టులో వాదనల తరువాత కెటిఆర్‌ను డిసెంబరు 31వ తేదీ వరకు అరెస్టు చేయకుండా ధర్మాసనం స్టే ఇచ్చింది. కాగా ఇదే విషయమై మంగళవారం నాడు హైకోర్టులో మరోసారి వాదనలు జరిగాయి. ఈ సందర్భంగా అటు కెటిఆర్ తరపున సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది సిద్దార్థ్ ధవే ఇటు అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి ఫార్ములా ఈ కార్ రేసుకు సంబంధించి ఎవరికి వారు తమ వాద నలు వినిపించారు. మొదట కెటిఆర్ క్వాష్ పిటిషన్‌పై వాదించిన సిద్దార్థ్ ధవే కెటిఆర్‌పై సర్కారు కావాలనే కేసు నమోదు చేసిందని, ఇది కక్ష పూరితంగా, కుట్ర పూరి తంగా చేసిందని తెలిపారు. ఫార్ములా ఈ కార్ రేసు అంతా నిబంధనల మేరకే జరిగిందని, ఎక్కడా >>2



# గత యేడాది అలా... కొత్తదారి ఎలా?

ఆకాశాన్ని అంటుతున్న ధరలతో అడుగంటుతున్న ప్రజల ఆశలు

బూజు పట్టిన చట్టాలు రద్దుల పద్దులోకి.. వేడుకల నీడలో తలెత్తుతున్న వెతలు

పన్నుల రాయితీల కోసం పరితపిస్తున్న ఉద్యోగులు

'గిట్టుబాటు'కోసం పొట్ట చేతబట్టిన రైతులు

**న్యూఢిల్లీ,డిసెంబరు 31:** కొత్తకొత్త అనుభూతులతో కోటి ఆశలతో కొత్తసంవత్సరంలోకి ప్రవేశిస్తున్నాం. విశ్వమానవాళిని 2025 సంవత్సరం పలకరిస్తోంది. ఈ ఏడాదిలో సాధించిన విజయాలను నెమరువేసుకుంటూ కొత్తసంవత్సరంలో సాధించాల్సిన లక్ష్యాలపై ఇపుడు మననం చేసుకుంటున్న ప్రజానీకం సంవత్సరం చివరి రోజున జరిగే వేడుకల్లో తలమునకలయి ఉన్నారు. రాజకీయ పార్టీలు సైతం తమతమ విజయాలను నెమరువేసుకుంటున్నాయి. వికసిత్‌భారత్ కలలను సాకారంచేయాలని ఎన్డీయే కూటమి ముందుకు వెళుతుంటే సర్వమత సమానత్వం రాజ్యాంగ పరిరక్షణ అంటూ ఇండియా కూటమి ముందుకు అడుగులువేస్తోంది ఈ క్రమంలో సామాన్య, మధ్యతరగతి ప్రజానీకం మదిలో మెదులుతున్న ఆశలపై ఇపుడు సర్వత్రా ఉత్కంఠ నెలకొంటున్నది. గ్రామీణ ఆర్థికవ్యవస్థ కొంతమేర మెరుగుపడటంతోపాటు గృహిణుల్లో పొదుపుశాతం కూడా మరింత మెరుగుపడిన సంవత్సరం ఇది. ఇదే స్ఫూర్తితో కొత్తసంవత్సరంలోకి సైతం ప్రవేశించేందుకు మహిళలు ఉద్యుక్తులవుతున్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు, వన్‌నేషన్ వన్ ఎలక్షన్ బిల్లులతోపాటు మరికొన్ని కీలక బిల్లులు ఈ ఏడాదిలోనే చట్టసభల్లోకి ప్రవేశించాయి. బూజుపట్టిన బ్రిటిష్‌కాలంనాటి చట్టాలు కూడా అనేకం రద్దులపద్దుల్లోకి వెళ్లిపోయాయి. లక్షల గ్రామాలకు 4జి కనెక్టివిటీ, ఇంటర్నెట్ సదుపాయాలతో డిజిల్ ఇండియా, టిజిటల్ తెలంగాణ, డిజిటల్‌ఎపి డిజిటల్‌సౌత్ అంటూ కొత్తనినాదం అమలుకు వచ్చిన సంగతి తెలిసిందే. ఎంతజరిగినా ఆర్థికవృద్ధి 6.5 శాతం మాత్రమేనని రేటింగ్ సంస్థలు అంచనావేసాయి. పెట్టుబడులు ఊతంతో వచ్చే కొత్త సంవత్సరంలో అయినా మన్మోహన్‌కాలంనాటి 10శాతం అభివృద్ధిని సాధించేందుకు పాలక ప్రభుత్వాలు లక్ష్యసాధన దిశగా వెళుతుండటం శుభపరిణామం. ఇక రానున్న ఏడాదిలో బంగారం, వెండి వంటి విలువైన ఖనిజవనరులు మరింత ప్రియం అవుతున్నాయి. ఇప్పటికే 80వేలను దాటేసిన బంగారం రానున్న కొత్తసంవత్సరంలో 10 గ్రాములు రూ.90వేలుపైచిలుకు పలికే ప్రమాదం లేకపోలేదు. అదేవిధంగా ఇప్పటికే లక్ష దాటిన కిలో వెండి మరింతగా పెరుగుతుందన్న అంచనాలు కూడా ఎక్కువగానే ఉన్నాయి. యుపిఐ లావాదేవీలు లక్షలకోట్లలో జరిగాయి. ఏడాదిచివరిలోనే 50 బిలియన్ లావాదేవీలు జరిగాయంటే డిజిటల్ లావాదేవీలవైపుకుటుంబాలు మళ్లుతున్నాయనే అర్థం. ఇన్వెస్టర్ల బేస్ పెరిగింది. స్టాక్ ఈక్విటీ మార్కెట్లు ఏడాదిలో ఎక్కువశాతం నష్టాలతోనే నడిచాయి. ఆదాని వ్యవహారం దేశాన్ని మొత్తం కుదిపేసింది. కొత్త ఏడాదిలో ఆభరణాల మార్కెట్లు మరింత చిగురిస్తాయనడంలో ఎలాంటి సందేహంలేదు. ప్రభుత్వ సంస్కరణలు, ఆధునిక కార్యాచరణలతో పెట్టుబడుల హబ్‌గా భారత్‌మారుతోంది. అదే దిశగా కొత్త సంవత్సరంలో కూడా టెక్నాలజీ రంగంలో మరింతపెట్టుబడులకు విదేశీ సంస్థలు ముందుకు రావడం గమనార్హం. కొత్తసంవత్సర బడ్జెట్‌లో అయినా ఆదాయపు పన్ను పరిమితిని ఐదు లక్షలనుంచి ప్రారంభించాలన్న డిమాండ్ ఎక్కువ వస్తోంది. అంటే ఐదు లక్షల సాలుసరి ఆదాయం వరకూ ఎలాంటిపన్నుల్లేని బడ్జెట్ కావాలని గ్రామీణ భారతావని మొత్తం కోరుతోంది. మొత్తం మీద ఏడాదిపాలన ముగిసిన ప్రభుత్వాలు ఏడాదిలో చేపట్టిన విజయాలను >>2

2025కు ప్రపంచమంతా అపూర్వ సాగతం 5

న్యూఇయర్ వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వం దూరం 3



## 4న కేబినెట్ భేటీ

కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసాపై చర్చ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 31:** తెలంగాణ రాష్ట్ర కేబినెట్ సమావేశం కానుంది. జనవరి 4న సాయంత్రం 4 గంటలకు సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ భేటీ జరగనుంది. రైతు భరోసా, భూమిలేని పేదలకు నగదు బదిలీపై చర్చించనున్నట్లు సమాచారం. రైతు భరోసాకు అర్హతలు, కొత్త విధివిధానాలతో పాటు భూమి లేని పేదలను గుర్తించడం తదితర అంశాలపై నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ఈ నెల (డిసెంబరు) 30నే >>2

# కెటిఆర్ విషయం 3, 4న చూద్దాం..

కొత్త సంవత్సరం కదా! ఓ రెండు రోజులు ఎంజాయ్ చేయనిద్దాం: మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్య



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబరు31:** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌పై రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి సెటైరికల్ వ్యాఖ్యలు చేశారు. కొత్త సంవత్సరం రోజున కేటీఆర్‌ను బాధ పెట్టవద్దని ఎద్దేవా చేశారు. న్యూ ఇయర్ వేళ ఆయనను ఎంజాయ్ చేయనివ్వాలని వ్యాఖ్యానించారు ఒక రెండు రోజులు ఎంజాయ్ చేయనిద్దామని... జనవరి 3,4 తేదీల్లో కేటీఆర్ గురించి చూద్దామని వ్యాఖ్యానించారు. జలసౌధలో మంగళవారం నీటిపారుదల శాఖ అధికారులతో మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నల్గొండ పార్లమెంటు పరిధిలోని నీటిపారుదల ప్రాజెక్టులపై సమీక్షించారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. నల్గొండ ప్రజల దశాబ్దాల కల ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్ట్ అని తెలిపారు. అధికారులు నిర్లక్ష్యంగా ఉంటే కాంట్రాక్టర్లు పనిచేయరని హెచ్చరించారు. కాంట్రాక్టర్ పని చేయకపోతే సంబంధిత మంత్రికి చెప్పాలన్నారు. దయ చేసి అధికారులు కంటితుడుపు పనులు చేసే ప్రయత్నం చేయొద్దని స్పష్టం చేశారు. అధికారులు సీరియస్‌గా పని చేస్తే అనుకున్న సమయానికి ప్రాజెక్ట్ పూర్తి చేయొచ్చని చెప్పారు. ఎస్ఎల్‌బిసి ప్రాజెక్ట్ 4 లక్షల ఎకరాలకు నీళ్లిచ్చే ప్రాజెక్ట్ అని వివరించారు. ఎస్ఎల్‌బిసి ఒక వరల్డ్ వండర్.. ఆ ప్రాజెక్టు పూర్తయితే.. >>2




# సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసులకు మహర్దశ



కార్పొరేట్ స్థాయిలో భవనాల నిర్మాణం

గచ్చిబౌలిలో మోడల్ రిజిస్ట్రేషన్ కార్యాలయం

రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ వెల్లడి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబరు31:** ప్రజలకు మరింత సమర్థవంతంగా పారదర్శకంగా ప్రభుత్వ సేవలను అందించడానికి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలను పునర్వ్యవస్థీకరించడం (రీఆర్గనైజేషన్)తో పాటు కార్పొరేట్ స్థాయిలో ఆధునిక సౌకర్యాలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను సీఎస్ఆర్ నిధులతో నిర్మించబోతున్నామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. మంగళవారం సచివాలయంలో ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురామరెడ్డితో కలిసి రంగారెడ్డి హైదరాబాద్, మేడ్చల్‌మల్కాజ్‌గిరి, సంగారెడ్డి జిల్లా కలెక్టర్లు, జిల్లా రిజిస్ట్రార్లతో మంత్రి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజి జ్యోతి బుద్ధప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా వారికి మెరుగైన వసతులు కల్పించడమే ధ్యేయంగా ఈ రెండు అంశాలను ప్రధానంగా దృష్టిలో పెట్టుకుని సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరణ, కొత్త బిల్డింగ్‌ల నిర్మాణం ఉండాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ కోసం వచ్చేవారు గంటల తరబడి చెట్ల కింద వేచి చూసే పరిస్థితి లేకుండా రాష్ట్రవ్యాప్తంగా అత్యాధునిక వసతులతో శాశ్వతంగా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలను నిర్మిస్తున్నామని ఇందుకు అవసరమైన భూములను గుర్తించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉండగా వాటిలో 37 మాత్రమే సొంత భవనంలో ఉన్నాయని మిగిలినవన్నీ అద్దె భవనాలలోనే కొనసాగుతున్నాయని ఈ పరిస్థితిని మార్చడానికి అన్ని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలను కార్పొరేట్ స్థాయిలో ఆధునిక సౌకర్యాలతో దశలవారీగా నిర్మిస్తామని తెలిపారు. మొదటి దశలో సంగారెడ్డి జిల్లాలో సంగారెడ్డి, పటాన్ చెరువు, మేడ్చల్ మల్కాజ్ >>2

